## అక్రమ సంబంధంతో

# భార్యను కడతేర్చిన భర్త

**పెనమలూరు జనవరి17,ప్రభాతవార్త :** నమ్మకంతో అందరినీ విడిచి సర్వసం నువ్వే అని నమ్మివచ్చిన భర్తే ఆమె పట్ల యముడయ్యాడు. జీవితాంతం అండగా ఉంటూ భరించాల్సిన భర్తే ఆమెను ఉద్దేశ్యపూర్వకంగా కడతేర్చిన వైనం. వివరాల్లోకి వెళితే అక్రమ సంబంధానికి అడ్డు



మీడియాకు వివరాలు తెలుపుతున్న మృతురాలి కుమారుడు కుమార్తె

వస్తుందని భార్యను ప్రియురాలు ఆకునూరు ఝాన్సీ తో కలసి భర్త ప్రసాద్ చౌదరి హత్యచేసారు.గత ఏడాది మే19న భార్యను హత్యచేసి సహజమరణంగా చిత్రీకరించి కుటుంబ సభ్యులను నమ్మించాడు.కుమారుడు తండ్రి ప్రవర్తనపై అనుమానంతో సెల్‌ఫోన్‌లో కాల్‌రికార్డింగ్స్ రెక్కీ నిర్వహించి తండ్రి కాల్‌రికార్డింగ్స్ ఆధారంగా తన తల్లిని చంపాడని గ్రహించి కుమారుడు మీడియా ముందుకు వచ్చాడు.పోరంకికి చెందిన ముక్కామల ప్రసాద్ చౌదరి, రేణుకాదేవి(46)భార్యభర్తలు. కుమారుడు నగేష్ లండన్‌లో చదువుకుంటున్నాడు.కుమార్తె తేజస్వీ హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి. మృతురాలు రేణుకాదేవికి పోరంకిలో బ్యూటిషియన్ చేయడానికి ఝాన్సీ ఇంటికి వచ్చేది.ఆమెతో రేణుక భర్త ప్రసాద్‌చౌదరికి పరిచయం ఏర్పడింది. క్రమేపి ఆ పరిచయం అక్రమ సంబంధంగా మారిపోయింది.సంతోషానికి అడ్డుగా ఉన్న రేణుకను తొలగించాలని ప్రసాద్,ఝాన్సీలు ప్లాన్ చేసారు.మే 18వతేదీ రాత్రి రేణుకాదేవి ఆకశ్మికంగా గుండుపోటుతో మృతి చెందినట్లు ప్రసాద్ అందరినీ నమ్మించాడు. తండ్రి ప్రవర్తనపై అనుమానమున్న కుమారుడు సెల్‌ఫోన్ కాల్ రికార్డింగ్స్ పెట్టగా 9నెలల డేటాను వినగా అసలు రంగు బయటపడింది. తండ్రి ప్రసాద్, ఝాన్సీ మధ్య ఫోన్ సంభాషణలు రికార్డింగ్ ఆధారంగా బట్టబయలు కావడంతో కుమారుడు నగేష్ వివరాలు మీడియాకు తెలియజేయగా పెనమలూరు పోలీసులు కేసు నమోదు చేసి ప్రసాద్,ఝాన్సీని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

## చోరీ కేసులో నిందితునికి
# 14రోజుల రిమాండ్

**తిరువూరు, జనవరి 17, ప్రభాతవార్త :** తిరువూరులో గురువారం జరిగిన చోరీ సంఘటనలో నిందితుడ్ని పోలీసులు శనివారం అరెస్టు చేశారు. కృష్ణా థియేటర్ సెంటర్లోని కిరాణా దుకాణంలో రూ.1లక్ష నగదు చోరీ జరిగినట్లు యజమాని దారా ఉపేంద్ర ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసిన పోలీసులు విచారణలో ఏ కొండూరు మండలం కోడూరుకు చెందిన కట్టా రామాంజనేయులు ఈ చోరీ చేసినట్లు గుర్తించి అదుపులోకి తీసుకుని నిందితుడి నుంచి చోరీసొత్తు స్వాధీనం చేసుకుని తిరువూరు కోర్టులో హాజరుపరచి, మేజిస్ట్రేట్ 14 రోజులు రిమాండ్‌కు ఆదేశించగా, నిందితుడ్ని నూజివీడు సబ్ జైలుకు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

# విజయవాడ వార్త

## పర్యావరణ హితమైన సంచులనే వాడండి
### చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అర్జునరావు



**విజయవాడ కార్పొరేషన్,జనవరి 17,ప్రభాతవార్త:** పర్యావరణ హితమైన సంచులనే వాడాలని మున్సిపల్ కార్పొరేషన్ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె.అర్జునరావు పేర్కొన్నారు. సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ నియంత్రణపై విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నప్పటికీ వినియోగదారులు 120 మైక్రోన్స్ కంటే తక్కువగా ఉన్న ప్లాస్టిక్‌ను వాడితే వారిపై చట్టపరమైన చర్యలు ఖచ్చితంగా తీసుకుంటామని, ఒకసారి వాడి పడేసిన ప్లాస్టిక్ వలన పర్యావరణానికి కాకుండా ఆరోగ్యానికి కూడా హాని కలుగుతుందని,కావున పర్యావరణ పరిరక్షణ,నగర పౌరుల ఆరోగ్యం కోసం సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ బ్యాన్‌ను ఖచ్చితంగా అమలు చేయాలన్నారు.

# రైజ్ ద్వారా మహిళా పారిశ్రామిక వేత్తల ఆలోచనలకు కార్యరూపం

**-రాష్ట్రంలోనే రైజ్ ఏర్పాటు అయిన తొలి జిల్లాగా ఎన్టీఆర్ జిల్లా**
**-జిల్లాలో 5 వేల మంది మహిళా పారిశ్రామికవేత్తలను చేయాలన్నదే లక్ష్యం**
**జిల్లా కలెక్టర్ లక్ష్మీశ**

**విజయవాడ తూర్పు , జనవరి 17 (ప్రభాతవార్త) :** మహిళా పారిశ్రామికవేత్తల ఆలోచనలకు గ్రామీణ పారిశ్రామిక నైపుణ్యాభివృద్ధి మరియు వ్యవస్థాపక కేంద్రం (రైజ్) ద్వారా కార్యరూపం ఇస్తున్నామని, జిల్లాలో 5 వేల మంది మహిళాలను పారిశ్రామిక వేత్తలగా తయారుచేసి ఒక కుటుంబం ఒక పారిశ్రామిక వేత్త సంకల్పాన్నీ నెరవేర్చేందుకు కృషి చేస్తున్నామని జిల్లా కలెక్టర్ డా. జి.



లక్ష్మీశ తెలిపారు. ఒక కుటుంబం ఒక పారిశ్రామికవేత్త సంకల్పాన్ని నెరవేర్చేందుకు రాష్ట్రంలో తొలిసారిగా కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నీతి అయోగ్ ద్వారా ఇబ్రహీంపట్నం మండలం గుంటుపల్లి జిల్లా పరిషత్ అపరణంలో ఏర్పాటు చేసిన గ్రామీణ పారిశ్రామిక నైపుణ్యాభివృద్ధి మరియు వ్యవస్థాపక కేంద్రం (రైజ్)ను జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ శనివారం పరిశీలించి మహిళా పారిశ్రామిక వేత్తలతో ముఖాముఖి నిర్వహించారు. అనంతరం మీడియా ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పారిశ్రామిక రంగాన్ని ప్రగతి పథంలో పయనింపజేసేందుకు పెద్దఎత్తున పెట్టుబడులను, వ్యవస్థాపకతను, ఉపాధిని, ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు గౌరవ ముఖ్యమంత్రి ఆలోచనలను ఆచరణలో పెట్టేందుకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఒక కుటుంబం ఒకపారిశ్రామిక వేత్త సంకల్పాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నామన్నారు. జిల్లాలో 5 వేల మంది మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో అడుగులు వేశామని ఇప్పటికే 1000 మందికి పైగా మహిళలను పారిశ్రామికవేత్తలుగా తయారు చేయడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం నేతృత్వంలోని నీతి అయోగ్ రాష్ట్రంలో తొలి సారిగా ఎన్టీఆర్ జిల్లాకు రైజ్ కేంద్రాన్ని మంజూరు చేయడం జరిగిందన్నారు. గత ఆగస్టు నెలలో ఇబ్రహీంపట్నం మండలం గుంటుపల్లి జిల్లా పరిషత్ ఆవరణంలో ఏర్పాటు చేసిన రైజ్ సెంటర్ ద్వారా మహిళాలకు రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్, ఎలీప్, వికాశ, స్కిల్ డెవలప్మెంట్ వంటి సంస్థల ద్వారా పారిశ్రామిక రంగంపై శిక్షణను అందిస్తున్నామన్నారు. మహిళలకు స్కిల్ డెవలప్మెంట్, మార్కెటింగ్, ఫైనాన్స్, సోషల్ మీడియా ప్లాట్ఫామ్ వినియోగం వంటి అంశాలలో పూర్తి స్థాయిలో శిక్షణ అందిస్తున్నామన్నారు. రైజ్ సెంటర్ నిర్వహణకు రూ. 1.67 కోట్ల రూపాయలు మంజూరు చేయాలని నీతి ఆయోగ్ కు ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. నీతి అయోగ్ సహకారంతో జిల్లాలో పెద్ద ఎత్తున మహిళలను పారిశ్రామికవేత్తలగా తీర్చిదిద్దేందుకు అవకాశం ఉంటుందన్నారు. రైజ్ శిక్షణ కేంద్రం నిర్వహణకు మేనేజర్ ను నియమించామని సెంటర్ నందు ఇంటర్నెట్, కంప్యూటర్ల సౌకర్యాలను ఏర్పాటు చేశామని మహిళలకు పారిశ్రామిక రంగంలో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించి వారి ఆలోచనలను ప్రాజెక్టుగా మలచి వ్యాపారస్తులుగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నామన్నారు. ఉత్పత్తుల తయారీ, మార్కెటింగ్ చేయడం, ఆదాయం పెంచుకునే మార్గాలు ఈ కేంద్రం ద్వారా నేర్చుకోవచ్చు అన్నారు. మహిళల్లో దాగివున్న సృజనాత్మక శక్తిని గుర్తించి ప్రోత్సహించేందుకు ఈ కేంద్రం ఉపయోగపడుతుందని వివరించారు. గ్రామీణ, పట్టణ స్వయం సహాయక సంఘాలు ఇప్పటికే విజయవంతంగా పారిశ్రామిక యూనిట్లను నిర్వహించుకుని మహిళా పారిశ్రామిక వేత్తలుగా ఎదుగుతున్నారన్నారు. మహిళలకు అందుబాటులో ఉన్న పథకాలు, బ్యాంకు లింకేజీ రుణాలను సద్వినియోగం చేసుకోవడం సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడం ఆన్లైన్ మార్కెటింగ్ అవకాశాలను వినియోగించుకోవడం వంటి అంశాలలో మహిళలను చైతన్యవంతులను చేసేందుకు (రైజ్) ఉపయోగపడుతుందన్నారు, జిల్లా తలసరి ఆదాయం గణనీయంగా పెంచాలన్న లక్ష్యాన్ని చేరుకునేందుకు ఒక కుటుంబం ఒక పారిశ్రామిక వేత్త సంకల్పం ఎంతో దోహదపడుతుందన్నారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని.. పారిశ్రామిక వేత్తలుగా ఎదిగి ఆర్థిక పరిపుష్టి సాధించాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ కోరారు. కార్యక్రమంలో విజయవాడ ఆర్డీవో కె. చైతన్య, డిఆర్ఐ పిడి ఏఎన్వీ నాంచారరావు, మెప్మా పిడి కృష్ణ ప్రసాద్, ఉద్యాన శాఖ అధికారి బాలాజీకుమార్, గ్రామ వార్డు సచివాలయ ప్రత్యేక అధికారి పి. జ్యోతి, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి శ్రీనివాసరావు, స్థానిక తహశీల్దార్ వై. వెంకటేశ్వరావు, ఎంపిడివో డి. శకుంతల మహిళా పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

## తిరువూరు నియోజకవర్గంలో హైకోర్టు ఆదేశాలకు పాతర..
# కోడి పందేలు,జూదాల జాతర

**ఎ కొండూరు, జనవరి 17, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గంలో ఈ సంక్రాంతి సందర్భంగా తిరువూరు, విసన్నపేట గంపలగూడెం మండలాల్లో కోడిపందాలు పేకాట జూద నిర్వాహకులపై హైకోర్టు ఆదేశాలను సైతం భేఖాతర్ చేసి వారి ఇష్టానుసారంగా బరులు ఏర్పాటు చేసి ఈ కోడి పందాలు పేకాట జూదాల జాతరతో అనేక వర్గాల కుటుంబాలు లక్షలాది రూపాయలు పోగొట్టుకుని ఎందరో పచ్చని సంసారాల్లో చిచ్చుపెట్టిన నిర్వాహకులు పట్ల పోలీస్ రెవిన్యూ శాఖ అధికారులు నోరు మెదపక పోవడం పట్ల నియోజకవర్గ ప్రజలు మహిళలు ఆయా శాఖల అధికారుల తీరును తీవ్రంగా ఆక్షేపించారు. తిరువూరు ఆర్డీవో వివిధ అధికారులతో సమావేశాలు ఏర్పాటు చేసి కోడి పందాలు కట్టడికి తీసుకోవాల్సిన చర్యలపై సమావేశం జూద నిర్వాహకుల పట్ల ఏ మాత్రం ఫలించకపోగా ఆర్డీవో కార్యాలయం దగ్గరలోనే కోడిపందాల నిర్వహించడం గమనార్హం. ఈ సంక్రాంతి ప్రతి ఏడాది జూద నిర్వాహకులు హైకోర్టు ఆదేశాలను బేఖాతర్ చేయడం పోలీస్ రెవిన్యూ శాఖల అధికారులు బరులు వద్ద 144 సెక్షన్ విధించకపోవడం కొందరు జంతు ప్రేమికులు ఆయా శాఖల అధికారులకు ఫోన్లు చేసినా స్పందించకపోవడం మిలియన్ డాలర్ల ప్రశ్నగా ఉందని తిరువూరు విసన్నపేట గంపలగూడెం మండలాల్లోని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంక్రాంతి సందర్భంగా ఆయా మండలాల్లోని బరుల్లో మద్యం ఏరులై పారినా సంబంధిత శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడం శోచనీయమని పలువురు విమర్శించారు. ఇకనైనా రోబోయే రోజుల్లో పోలీస్ రెవిన్యూ ఎక్సైజ్ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి జూద క్రీడల బరుల వద్ద 144 సెక్షన్ అమలు జంతు హింస నిరోధక చట్టం గట్టిగా అమలు చేసే విధంగా హైకోర్టు పటిష్ట చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో హైకోర్టు ఆదేశాల పట్ల ప్రజల్లో నమ్మకం సన్నగిల్లి ప్రజాస్వామ్య చట్టాలు అపహాస్యం పాలు కాకుండా చట్టాలను కాపాడి కోడి పందాలు పేకాట కోసాట గుండాట మద్యం లాంటి సంసారాలు గుల్లచేసే ఈ జూద క్రీడలను నిరోధించాలని నియోజకవర్గ ప్రజలు సంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించే క్రీడలను ప్రోత్సహించాలని కోరారు.

## సోషల్ మీడియాలో పోస్టుతో
# ఈజీ చోరీ

**కంకిపాడు జనవరి17,ప్రభాతవార్త :** మోసాలు చేసే నేరగాళ్ళు కొత్త పంథాను ఎంచుకున్నారు. దొంగతనాలు,ఇళ్ళల్లో చోరీలకు పాల్పడే వాళ్ళకి సోషల్ మీడియానే వాళ్ళకి ఆచూకీ అయింది. దొంగతనానికి గురైనట్లు తెలుసుకున్నారు. క్లూస్‌టీం,డాగ్‌స్క్వాడ్‌లతో పోలీసులు పలు కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు.ఆశ్చర్యమేమంటే ఫిర్యాది నివాసముంటున్న భవనంలో మరో



ఉయ్యూరు పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలోని గండిగుంట గ్రామంలో శనివారం తెల్లవారుజామున భారీ దొంగతనం జరిగింది.గండిగుంట గ్రామానికి చెందిన జూలూరు లక్ష్మీసందీప్ అనే వ్యక్తి తన కుటుంబ సభ్యులతో కలసి పండుగ సందర్భంగా 14వతేదీన విజయవాడలోని బంధువుల ఇంటికి వెళ్ళారు.ఈ రోజు ఉదయం 17వతేదీ ఇంటికి తిరిగి వచ్చి చూడగా ఇంటితలుపులు తెరచి ఉండటంతో పాటు బీరువాలు ఓపెన్‌చేసి లాకరుకల పగులకొట్టినట్లు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చాడు.పరిశీలనలో సుమారు 20కాసుల బంగారు ఆభరణాలు,3కిలోల వెండి వస్తువులు మూడు కుటుంబాలు నివాసముంటున్నప్పటికీ దొంగతనం జరగడానికి ప్రధానకారణం ఇంట్లో ఎవరూలేరనే పక్కాసమాచారమేనని పోలీసులు భావిస్తున్నారు.మేము ఇంట్లోలేమనే సమాచారం సోషల్‌మీడియాలో పెట్టిన పోస్టుల వల్ల చోరీకి ఈజీ అయి ఉండవచ్చని పోలీసులు తమకోణంలో దర్యాప్తు ముమ్మరంచేసారు.ఈ సందర్భంగా టౌన్ సి.ఐ.టివివి రామారావు మాట్లాడుతూ వ్యక్తిగత సమాచారం త్రీడీ సోషల్‌మీడియాలో లైవ్‌అప్డేట్స్ ఇవ్వొద్దని ఇంట్లో సిసి కెమెరాల నిఘా ఉండాలని, ఎక్కడికైనా వెళ్ళే క్రమంలో స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని సూచించారు.

## ఎన్‌హెచ్‌పై వాహనాల తనిఖీలు

**ఎ కొండూరు, జనవరి 17, ప్రభాతవార్త :** విజయవాడ మైలవరం ఎ కొండూరు తిరువూరు జగదల్‌పూర్ జాతీయ రహదారి-30పై ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు పోలీస్‌స్టేషన్ ఎస్సై గంధం మహాలక్ష్ముడు శనివారం సాయంత్రం సిబ్బందితో కలిసి



వాహనాల తనిఖీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మహాలక్ష్ముడు జాతీయ రహదారిపై వెల్లే పలు వాహనాలను ఆపి రికార్డులు సరైన పత్రాలను పరిశీలించారు. అలాగే ఆటో డ్రైవర్లను ఆటో రికార్డులను ఫోర్స్‌లా ఉంచాలని రహదారి భద్రత పాటించాలని ద్విచక్రవాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని ద్విచక్రవాహన చోదకులు సీటుబెల్టు ధరించి వాహనాలు నడపాలని ఎస్సై గంధం మహాలక్ష్ముడు సూచించారు.

## డొక్కు అద్దె బస్సులు మాకొద్దు సారు..
### - ఆర్టీసి సంస్థ బస్సులు నడపండి సార్.. ప్రయాణీకుల మొర

**ఎ కొండూరు, జనవరి 17, ప్రభాతవార్త :** విజయవాడ ఆర్టీసి డిపో నుండి విజయవాడ మైలవరం చీమలపాడు కుదప మాధవరం మీదుగా విస్సన్నపేట నడిపే హైర్ బస్సులు సకాలంలో రావడం లేదని ఈహైర్ బస్‌లు కండీషన్‌లో లేదని ఈ హైర్ బస్సుల్లో గమ్యానికి చేరుకుంటామనే గ్యారంటీ లేదని పలువరు ప్రయాణీకులు డొక్కు అద్దె బస్సుల నిర్వహణ తీరును విమర్శించారు. ఇటీవల కాలంలో ఈ బస్సులు ఇంజన్‌లోపం టైర్లు తరచూ పంక్చర్ కావడం డ్రైవర్లు బస్సులను స్టేజీల్లో ఆపడం లేదని స్త్రీ శక్తి ఉచిత బస్సు పథకంలో తమ పట్ల కండెక్టర్‌లు డ్రైవర్లు అనుచితంగా చులకన భావంతో వ్యవహరిస్తూ కించపరుస్తూ మాట్లాడుతున్నారని పలువురు మహిళలు వీరి తీరును ఆక్షేపించారు. ఈ విజయవాడ మైలవరం చీమలపాడు కుదప మాధవరం నుండి విసన్నపేటకు నడిపే ఈ హైర్ డొక్కు బస్సుల స్థానంలో సంస్థకు చెందిన కండీషన్ బస్సులు నడపాలని ప్రయాణం సుఖమయం సుభప్రదంగా చేసి గమ్యానికి సకాలంలో తీసుకోవాలని కొత్త బస్సులు, అదనంగా ప్రయాణీకుల రద్దీ దృష్ట్యా ఈ రూటులో ప్రవేశపెట్టి తమ కష్టాలను గట్టెకించాలని పలువురు సంస్థ చైర్మన్‌కు ఎండికి ఆర్‌ఎంకి విజ్ఞప్తి చేశారు.

## ఎమ్మెల్యే నిర్ణయాన్ని స్వాగతించిన రైతు బజార్ వ్యాపారస్తులు

**తిరువూరు, జనవరి 17, ప్రభాతవార్త :** గత ప్రభుత్వంలో ఐదు సంవత్సరాలు రైతు బజార్లో కొంతమంది సొసైటీ దుకాణదారులు ఐదు సంవత్సరాలు షాపులు మారకుండా వ్యాపారం కొనసాగించారు రైతు బజార్లో చాలామంది దుకాణదారులు మాకు అన్యాయం జరిగిందని కొంతమంది వ్యాపారస్తులు, కొంతకాలంగా రైతు బజార్లో షాపులకు చీటీలు వేయకుండా మాకు అన్యాయం జరిగిందని అని ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావుదృష్టికి తీసుకురాగా స్పందించిన ఎమ్మెల్యే రైతు బజార్లో ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా నాకు అందరూ సమానమేనని అన్ని షాపులకు ప్రతివారం చీటీలు వేయించడంతో ఎమ్మెల్యే తీసుకున్న నిర్ణయం మాకు సంతోషంగా ఉందని రైతు బజార్ వ్యాపారస్తుల హర్షం వ్యక్తపరుస్తున్నారు.





## సౌత్ ఇండియన్ బ్యాంక్ కు రూ.374 కోట్ల నికర లాభం

**అమరావతి, జనవరి 17, ప్రభాతవార్త :** 2025-26 ఆర్థిక సంవత్సరం మూడవ త్రైమాసికానికి అత్యధిక త్రైమాసిక నికర లాభం రూ. 374.32 కోట్లను సాధించినట్లు సౌత్ ఇండియన్ బ్యాంక్ ప్రతినిథులు వెల్లడించారు. 2024-25 మూడవ త్రైమాసికంలో సాధించిన రూ.341.87 కోట్లతో పోలిస్తే 9 శాతం వృద్ధి అన్నారు. అంతకు ముందు సంవత్సరంతో పోలిస్తే 19 శాతం వృద్ధిని నమోదు చేసింది.

## మాజీ సిఎం జగనకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన నరెడ్ల వీరారెడ్డి

**ఎ కొండూరు, జనవరి 17, ప్రభాతవార్త :** వైసిపి అధినేత మాజీ సిఎం వైఎస్ జగనన్నను స్టేట్ గ్రీవెన్స్ సెల్ జనరల్ సెక్రటరీ నరెడ్ల వీరారెడ్డి జగనన్నను కలుసుకొని సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జగనన్నను వీరారెడ్డి కలుసుకున్న సందర్భంగా రాష్ట్రంలో పార్టీ బలోపేతంపై తీసుకోవాల్సిన చర్యలు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు గురించి పార్టీ జెండా కులం మతం చూడకుండా ప్రతి ఒక్క అర్హుడైన లబ్దిదారుడికి ఆధార్ కార్డు ప్రమాణికంగా ఇళ్ల వద్దకే వాలంటీర్ల ద్వారా అందించిన ఘనతను గురించి ప్రతి గ్రామంలో గ్రామ సచివాలయాల ఏర్పాటు, హెల్త్ క్లీనిక్ రైతు భరోసా కేంద్రాలు స్వంత భవనాల నిర్మాణం ద్వారా గ్రామాల్లో విప్లవాత్మకమైన మార్పులు తెచ్చిన వైసిపి పాలన తీరును ప్రజల్లోకి గట్టిగా తీసుకొని వెళ్లి చైతన్యం తేవాలని కూటమి ప్రభుత్వం సూపర్-6 పథకాలు అమలులో మోసం చేసిన తీరును ఎండగట్టాలని తద్వారా ప్రజల్లో వైసిపి పట్ల సానుభూతి పవనాల ద్వారా స్థానికంగా అధికారంలో మెజార్టీ సీట్లు సాధించే విధంగా విభేదాలు విడనాడి శక్తి వంచన లేకుండా కృషి చేయాలని జగనన్న ఈ సందర్భంగా తన దృష్టికి తెచ్చిన విషయాలను వీరారెడ్డి మీడియాకు తెలిపారు.

## రాష్ట్ర స్థాయి ప్రధమ బహుమతి అందుకున్న ధార్మికకు అభినందనల వెల్లువ

**పెదనందిపాడు జనవరి 17 (ప్రభాతవార్త)** ఇటీవల నరసరావుపేటలో ఐడీపీఎస్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రాష్ట్రస్థాయి అండర్ 15 బాలికల చదరంగ పోటీలలో పెదనందిపాడు లైన్స్ మాంటిసోరి పాఠశాలకు చెందిన ఆరో తరగతి విద్యార్థి నూతి ధార్మిక. రాష్ట్రస్థాయి ప్రథమ బహుమతి 5000 రూపాయలు నగదు ట్రోఫీని స్థానిక శాసనసభ్యులు చదలవాడ అరవింద్ బాబు ద్వారా అందుకున్నారు. ఈ సందర్భంగా పెదనందిపాడు లైన్స్ మాంటిసోరి పాఠశాల పాలకవర్గం. దాసరి శేషగిరిరావు. ముద్దన నగరాజకుమారి రాఘవయ్య. అరవపల్లి కృష్ణ. ప్రిన్సిపాల్ కిరణ్ జోష్. సిబ్బంది బాజీ మున్ని. సిహెచ్ నరేష్ తదితరులు విజేత ధార్మికకు శుభాశీస్సులు అందజేశారు.

## పెదవడ్లపూడిలో సీఎం రిలీఫ్ ఫండ్
# చెక్కుల పంపిణీ

**మంగళగిరి, జనవరి 17, ప్రభాతవార్త:** మంగళగిరి మండలం పెదవడ్లపూడి గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్‌కు సంబంధించిన చెక్కులను మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు టిడిపి నాయకులు లబ్ధిదారులకు ఇంటి వద్దకు వెళ్ళి అందజేశారు..గ్రామానికి చెందిన సూదన గుంట నరసింహారావుకు రూ.75,866, యొళ్ల సామ్రాజ్యంకు రూ.55,783, ఈదర రామ్మోహన రావుకు రూ.35,641, మన్నం శిరోమణికి రూ.25,000, చింతల శ్రీదేవికి రూ.25,541, షేక్ గౌసియాకు రూ.20,000 వేల రూపాయల చొప్పున సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేశారు..ఈ సందర్భంగా మొత్తం రూ.2,37,831 విలువైన చెక్కులు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఆర్థిక సహాయం అందించిన మంత్రి, స్థానిక శాసనసభ్యులు నారా లోకేష్‌కు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.చెక్కులను అందజేసిన వారిలో మంగళగిరి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్, గ్రామ పార్టీ అధ్యక్షులు యేళ్ళ శివరామయ్య, మాదల రమేష్ బాబు, కనపాల సాగర్ , మొద్దుకూరి రమేష్, యోమినేని సుధాకర్, కిషోర్, కఠారి సాంబయ్య, కాకర్లమూడి సారంగపాణి, యం డి కరిముల్లా, జాలాది సందీప్, బుల్లబ్బాయ్, ఓంకార్, పత్రాశ్రీనివాస రావు ,గుడిమెట్ల ఎల్లయ్య, శ్రీమన్నారాయణ, బాజీ, గోపీ తదితరులు పాల్గొన్నారు..



## భక్తిప్రపత్తులో షబేమేరాజ్..
## అతావుల్లా బాబా దర్బార్లలో అన్నదానం

**ఎ కొండూరు, జనవరి 17, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండలం చీమలపాడు, కృష్ణారావుపాలెం తదితర గ్రామాల్లో ముస్లీం సోదరులు షబేమేరాజ్ ఘనమైన రాత్రిని అత్యంత



భక్తిశ్రద్దలతో ఆనందోత్సాహాలతో శుక్రవారం రాత్రి జరిపారు. ఈ సందర్భంగా చీమలపాడు మదీనా మస్జీద్‌లో యుపికి చెందిన ముఫ్తి అస్లం రజా ఖాద్రీ సాహెబ్ పాల్గొని మాట్లాడుతూ జగత్ ప్రవక్త హజరత్ ముహమ్మద్ ముస్తఫా సల్లాల్లాహు అలైహివ సల్లం దైవదూత ద్వారా సప్తాకాశాలు, గగన యాత్ర చేసిన ఈ రాత్రి ప్రాముఖ్యతను వివరించారు. ప్రతి ఒక్క ముస్లీం ప్రతి రోజు 5పూటల నమాజ్ చేయాలని, ఇస్లాం 5 మూల స్థంభాల్లో నమాజ్ ఒకటని ప్రతి ఒక్క ముస్లీం విధిగా 5పూటల నమాజ్ ఆచరించాలని, జగత్‌ప్రవక్త నమాజ్ గురించి హదీసుల్లో వివరించిన బోధనలను అస్లం రజా ఖాద్రీ సాహెబ్ తెలిపారు. నమాజ్ ద్వారానే ప్రతి ముస్లీం పరలోక సాఫల్యం పొందుతామని ప్రేమ శాంతి, పరమత సహనం లౌకికత్వం ద్వారా సూఫీయిజం అభివృద్ధి చెందిందని సూఫీ మహనీయుల బాట ద్వారానే మనం ప్రపంచ శాంతి సోదరభావం జాతి సమైక్యత సమగ్రతకు పాటుపడాలని ముస్లీంలను కోరారు. ఈ షబే మేరాజ్ రాత్రి జగత్ ప్రవక్త ఖురాన్‌పై గగన యాత్ర నిర్వహించి అల్లాను కలుసుకుని 5పూట్ల నమాజ్‌ను బహుమతిగా తీసుకొచ్చిన సందర్భాన్ని ముఫ్తి అస్లం రజా ఖాద్రీ సాహెబ్ వివరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఇమామ్ షాహనూర్ ఆలం (బీహార్) ఎఎంటికె దర్బార్ పీఠాధిపతి ఖాజా మొహియుద్దీన్, జాఫర్ సాదిక్ మౌజన్ ఎండి ఇస్మాయిల్, జాఫర్, అబ్దుల్ ఖాదర్ ఫైరోజ్ ఎస్‌కె షరీఫ్ షాజు, ఖాదర్‌షా, ఏజాజ్, మగ్బూల్ తాజ్ ఖాదర్‌బాబు తదితరులు పాల్గొన్నారు. అతావుల్లా బాబా దర్బార్‌లో దివ్య అన్నసమారాధన షబేమేరాజ్‌ను పురస్కరించుకుని అలుపెరుగని అన్నదాత, నఖీబుల్ ఔలియా హజరత్ అతావుల్లా బాబా వారి దివ్య ఆశీస్సులతో బాబా ఆధ్యాత్మిక వారసుడు ఖాజా బాబా కులమతాలకతీతంగా దర్బార్‌కు వచ్చిన భక్తులకు అన్నదానం జరిపారు. అతావుల్లా బాబా దివ్య సమాధిని సందర్శించి బాబా పవిత్రాత్మకు శాంతి చేకూరాలని దువా చేశారు.

## అమెజాన్ గ్రేట్ రిపబ్లిక్ డే సేల్

**విజయవాడ / అమరావతి, జనవరి 17, ప్రభాతవార్త :** అమెజాన్ గ్రేట్ రిపబ్లిక్ డే సేల్ 2025లో విస్తృతశ్రేణిలో సొమ్మును ఆదా చేసుకోవాలని అమెజాన్ ప్రతినిథులు తెలిపారు. ల్యాప్టాప్లు, మోనిటర్లు, ఆఫీసు ఫర్నీచర్, పారిశ్రామిక ఉపకరణాలు, హెచ్ పి, సామ్సంగ్, హావెల్స్, ప్రెస్టీజ్, బాచ్, ఫిలిప్స్, విర్ల్పూల్, ఎల్జీ షావ్మి, తదితరాలపై 80 శాతం వరకు తగ్గింపు, టోకు డీల్స్ పై 6 శాతం వరకు తగ్గింపు, ప్రీపెయిడ్ ఆర్డర్లపై క్యాష్బ్యాక్లో 9,999లను అమెజాన్ బిజినెస్ ఆఫర్లుంటాయన్నారు.

